ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): డా.బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 విద్యాసంవత్సరంలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైందని కూకట్‌పల్లి స్టడీ సర్కిల్ కోఆర్డినేటర్ సాయి ఏడుకొండలు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, డిగ్రీలో ప్రవేశాలకు రెగ్యులర్, ఓపెన్ ఇంటర్, ఐటీఐ, ఇతరత్రా ప్లస్ 2 చదివిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 13లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. మరిన్ని వివరాలకు 7382929748లో సంప్రదించవచ్చని సాయి ఏడుకొండలు తెలిపారు.

త్వరలో వరద నీటి డ్రైన్ల నిర్మాణం



ముంపు సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని శిల్పా బృందావనంలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తుందని కాలనీ వాసులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కార్పొరేటర్ జీహెచ్‌ఎంసీ సిబ్బందితో కలిసి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరద నీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. వరద నీటి డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని, వెంటనే పనులు చేపడతామని కార్పొరేటర్ ప్రజలకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, నరసింహారెడ్డి, మోజేష్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

హైదర్‌నగర్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కూకట్‌పల్లి జయానగర్ ఏఎంవై స్పోర్ట్స్ అరేనాలో ఎన్‌వీఆర్ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫెస్ట్‌ను బీజేపీ వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.వంశీరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో స్థానిక యువతతో పాటు పలువురు క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడల ద్వారా స్నేహభావం, ఐక్యత పెంపొందడంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. గెలుపోటములు సహజమని, వాటిని వ్యక్తిగతంగా తీసుకోకుండా గెలిచిన వారిని అభినందించాలని సూచించారు. కార్యక్రమంలో భాస్కర్‌గౌడ్, గోపాలరావు, వేణు, రాజు, కృష్ణ క్రీడాకారులు పాల్గొన్నారు.



నూతన అధ్యక్షుడు సాధుప్రతాప్‌రెడ్డిని సత్కరిస్తున్న కాలనీవాసులు

బాలాజీనగర్ అధ్యక్షుడిగా ప్రతాప్‌రెడ్డి విజయం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ హౌసింగ్ బోర్డు కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో సాధు ప్రతాప్‌రెడ్డి విజయం సాధించారు. కాలనీ ఆవిర్భావం తర్వాత ప్రత్యక్ష ఎన్నికలు జరగడం ఇదే తొలిసారి. మొత్తం 530 ఓట్లకు గాను ఎన్.వెంకటరాంరెడ్డికి 226 రాగా.. సాధు ప్రతాప్‌రెడ్డికి 304 ఓట్లు వచ్చాయి. సాధుప్రతాప్‌రెడ్డి విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అలాగే, ప్రధాన కార్యదర్శిగా దాట్ల రామరాజు, ఉపాధ్యక్షులుగా చంద్రారెడ్డి, బానోత్ కాంచన, కోశాధికారిగా ఐఎస్ ఉదయ్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా సిద్ధారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా కేవీవీ సత్యనారాయణ మూర్తి ఎన్నికయ్యారు. వారు సోమవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు.

వి.రామారావునగర్ అధ్యక్షుడిగా రాజుచారి

అల్లాపూర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): వి.రామారావునగర్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా రాజుచారి ఘన విజయం సాధించారు. అల్లాపూర్ డివిజన్‌లోని వి.రామారావునగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. 523 ఓటర్లకు గాను 511ఓట్లు పోలయ్యాయి. 5 ఓట్లు చెల్లకపోగా.. చెల్లుబాటు అయిన 506 ఓట్లలో 233 ఓట్లు సాధించిన రాజుచారి విజేతగా నిలిచారు. సమీప ప్రత్యర్థి బి.యాదగిరికి 180 ఓట్లు, బి.వెంకటరమణకు 75, సాంబకు 18 ఓట్లు పడ్డాయని ఎన్నికల నిర్వాహకులు తెలిపారు.



పోలీసుల సమక్షంలో బాధితులకు బ్యాగు అందజేస్తున్న ఆటో డ్రైవర్ శ్రీను

ఆటోలో మరిచిపోయిన బ్యాగు అప్పగింత

హైదర్‌నగర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికురాలు తన బ్యాగును ఆటోలోనే మరిచిపోగా.. ఆ బ్యాగును పోలీసుల సమక్షంలో సదరు ప్రయాణికురాలికి ఆటోడ్రైవర్ అందజేశారు. వివరాల్లోకి వెళితే.. జగద్గిరిగుట్ట లెనిన్‌నగర్‌కి చెందిన లావణ్య, రామకృష్ణ ప్రియ అక్కాచెల్లెళ్లు. షాపింగ్ కోసం లెనిన్‌నగర్‌లో ఆటో బుక్ చేసుకుని కేపీహెచ్‌బీ రోడ్ నంబర్ 1కు వచ్చారు. ఆటోలోనే బ్యాగును మరిచిపోయారు. వెంటనే వారు కేపీహెచ్‌బీ పోలీసులకు సమాచారం అందించగా.. స్పందించిన పోలీసులు ఆటో డ్రైవర్‌తో మాట్లాడి స్టేషన్‌కు పిలిపించారు. స్టేషన్‌కు వచ్చిన ఆటో డ్రైవర్ శ్రీను బాధిత మహిళలకు పోలీసుల సమక్షంలో వారి బ్యాగు అందజేశారు. బ్యాగులో రూ.1.20లక్షలు ఉన్నాయని, స్పందించిన పోలీసులకు, బ్యాగు అప్పగించిన డ్రైవర్ శ్రీనుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

వానొస్తే నరకమే

- రోజుల తరబడి రోడ్లపై నిలుస్తున్న వర్షపు నీరు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో కాలనీవాసులు



చెరువును తలపిస్తున్న ప్రకాశ్‌నగర్ కాలనీ.. ఇన్‌సెట్‌లో మోకాలిలోతు నీటిలో నడిచి వెళ్తున్న మహిళ

కూకట్‌పల్లి, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): వానొస్తే నరకమే అంటున్నారు కాలనీవాసులు. వర్షం పడితే చాలు కూకట్‌పల్లిలోని రోడ్లన్నీ దారుణంగా మారుతున్నాయి. చిన్నపాటి వానకే రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. రోజుల తరబడి నీరు నిలిచి బురదగా మారి ఇసుక మేటలు కనిపిస్తున్నాయి. ఇసుక మేటలు వేసిన రహదారులపై ప్రయాణించలేకపోతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీవాసుల ఇబ్బందులను పాలకులు, అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



ఇసుకతో నిండిన కాలనీ రోడ్డు

వారం రోజులు ఇబ్బందులే...

కూకట్‌పల్లి డివిజన్‌లోని ప్రకాశ్‌నగర్, హెచ్‌ఏఎల్ కాలనీలో వర్షం పడిందంటే చాలు కాలనీవాసులు నరకయాతన అనుభవించాల్సిందే. ఒకటి కాదు రెండు కాదు.. వారం పాటు వరద నీరు రోడ్లపైనే నిలిచి ఉంటుంది. పాదచారులు కనీసం నడుచుకుంటూ వెళ్లలేని పరిస్థితి నెలకందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మోకాళ్ల లోతు వరకు వరద నీరు నిలిచి ఉండడంతో బైకుపై వెళ్లలేకపోతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పొంగుతున్న మ్యాన్‌హోల్స్..

వర్షానికి తోడు మ్యాన్‌హోల్స్ నిండి రోడ్డుపై మురుగు పారుతుండడంతో కాలనీవాసులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు వరద నీరు.. మరోవైపు మురుగునీటితో కాలనీలోని రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్లపై నీరు నిల్వకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

వరద నీటితో ఇబ్బంది పడుతున్నాం



వర్షకాలం వచ్చిందంటే చాలు కాలనీలో రోడ్లు గుంతలమయంగా మారాయి. చిన్న వర్షం పడినా రోడ్లన్ని వరద నీటితో పూర్తిగా నిండిపోతున్నాయి. దీనికితోడు మ్యాన్‌హోల్స్ పొంగి పొర్లుతుండడంతో నరకం చూస్తున్నాం. అధికారులు స్పందించి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలి.

- లక్ష్మణ్‌కుమార్, ప్రకాశ్‌నగర్, కూకట్‌పల్లి

సెంట్రింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు అండగా ఉంటా

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): జంటనగరాల సెంట్రింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి డివిజన్ ఏవీబీపురంలోని అసోసియేషన్ కార్యాలయంలో జంట నగరాల సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ కూకట్‌పల్లి శాఖ నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. కూకట్‌పల్లి శాఖ నూతన అధ్యక్షుడిగా సత్యనారాయణ, ప్రధానకార్యదర్శిగా తేజారావులతో పాటు కమిటీ సభ్యులంతా ప్రమాణాస్వీకారం చేశారు. ఈ సందర్భంగా సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భవన నిర్మాణ రంగంలో కష్టపడి పనిచేస్తున్న కార్మికులందరికి ఎల్లప్పుడు అండగా ఉంటానని హామీనిచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను వారు ఘనంగా సన్మానించారు.



మిత్రహిల్స్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గ సభ్యులు

మిత్రహిల్స్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు

హైదర్‌నగర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): మిత్రహిల్స్ కాలనీ హౌస్ ఓనర్స్ నూతన సొసైటీని ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా దేశాయ్ సుధాకర్‌రావు, అధ్యక్షుడిగా సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్, జనరల్ సెక్రటరీగా కాట్రగడ్డ రమేష్, జాయింట్ సెక్రటరీగా సూర్యనారాయణరాజు, కోశాధికారిగా శ్రీనివాస్, కార్యనిర్వాహక సభ్యులుగా రమేష్, రాంబాబు, నరేంద్ర, కుమార్ నియమితులయ్యారు. ఈ కొత్త సొసైటీలోకి దాదాపు 72 శాతం హౌస్ ఓనర్స్ చేరి శుభాకాంక్షలు తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



సునీల్ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందాడు. పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బిహార్‌కు చెందిన పహారిరాయ్ కుమారుడు సునీల్(28) ఉపాధి కోసం వలస వచ్చి దేవరయాంజాల్ గ్రామంలో ఉంటూ కూలీగా పని చేస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన విజయచౌదరి కుమారుడు రంజన్‌కుమార్‌తో పాటు మరో ఇద్దరు యువకులతో కలిసి గదిని అద్దెకు తీసుకుని ఉంటున్నారు. ఈ నెల 3వ తేదీన గ్యాస్ విషయంలో రంజన్‌కుమార్, సునీల్ మధ్య గొడవ జరిగింది. ఇద్దరు కొట్టుకోవడంతో చిన్న గాయాలయ్యాయి. తర్వాత ఎవరికి వారు తమ పనికి వెళ్లిపోయారు. ఈ నెల 7న సునీల్ ఆరోగ్యం సరిగా లేదని, తీవ్ర తల నొప్పి వస్తోందని చెప్పడంతో స్నేహితులు అతడిని గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న సునీల్ శనివారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా: ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో ఎలాంటి చిన్న సమస్య తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలని, సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ హామీనిచ్చారు. హఫీజ్‌పేట్ ఉషోదయ ఎన్‌క్లేవ్ కాలనీ వాసులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అసంపూర్తిగా మిగిలిన రోడ్లు, డ్రైనేజీలను పూర్తిచేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. త్వరలో ఉషోదయ ఎన్‌క్లేవ్ కాలనీలో పర్యటిస్తానని, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ దీపాలు వంటి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేస్తున్న ఉషోదయ ఎన్‌క్లేవ్ కాలనీ వాసులు

కాంగ్రెస్‌తోనే కుత్బుల్లాపూర్ అభివృద్ధి: కూన

గాజులరామారం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని పలు బస్తీలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని కృష్ణ మహాలక్ష్మీనగర్, షిరిడీ హిల్స్, పీపీనగర్, జగద్గిరిగుట్ట రాజీవ్‌గృహకల్ప, బాలాజీ లే-అవుట్ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులతో పాటు భీమేశ్వర స్వామి దేవస్థానం సభ్యులు శ్రీశైలంగౌడ్‌ను ఆదివారం గాజుల రామారంలో ఆయన కార్యాలయంలో కలిసి తమ కాలనీల్లోని డ్రైనేజీ, వీధి దీపాలు, సీసీ రోడ్ల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు. వెంటనే ఆయన ఆయా శాఖల అధికారులకు ఫోన్ చేసి అభివృద్ధి పనులను చేపట్టాలని కోరారు. అలాగే రాజీవ్‌గృహకల్పలో పార్కు, ఫంక్షన్‌హాల్, బస్తీ దవాఖానాలు లేక అక్కడి ప్రజలు వేరే ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, త్వరలోనే వాటిని సమకూర్చాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీతోనే కుత్బుల్లాపూర్ అభివృద్ధి సాధ్యమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఈ నియోజవకర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని కూన తెలిపారు.

నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమల బెడద, వీధిదీపాలు, ఇతర ఏ సమస్యలు ఉన్నా జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని వారు తెలిపారు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారని వారు చెప్పారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాట 37, వంకాయ 23, బెండకాయ 45, పచ్చి మిర్చి 55, బజ్జి మిర్చి 55, కాకరకాయ 32, బీరకాయ 26, క్యాబేజీ 11, బీన్స్ 60, క్యారెట్ 41, గోబీపువ్వు 21, దొండకాయ 26, చిక్కుడు కాయ 55, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 28, క్యాప్సికం 50, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 16, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 22, మామిడికాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 25, ముల్లంగి 6-8, చిలగడదుంప 35, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 65, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

లవర్‌తో మాట్లాడుతున్నాడని.. వ్యక్తి మెడపై బ్లేడ్‌తో దాడి

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): తన లవర్‌తో మాట్లాడుతున్నాడన్న అనుమానంతో ఓ ప్రేమికుడు ఓ యువకుడి మెడను బ్లేడ్‌తో కోశాడు. ఈ సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏపీ శ్రీకాకుళంకు చెందిన బతవల్ బర్ధన్(33) నాలుగు సంవత్సరాలుగా మూసాపేట్ జనతానగర్‌లో వెల్డింగ్ పనులు చేసుకుంటు నివాసముంటున్నాడు. ఆయన ఆదివారం స్థానికంగా ఉన్న చర్చి వద్ద ఉండగా మూసాపేటకు చెందిన బోస్ అలియాస్ భాస్కర్ అతని వద్దకు వచ్చి తన లవర్‌తో ఎందుకు మాట్లాడుతున్నావంటూ గొడవ పెట్టుకున్నాడు. అనంతరం తన జేబులో ఉన్న బ్లేడ్‌తో బతవల్ బర్ధన్ మెడపై దాడి చేశాడు. దీంతో బతవల్ బర్ధన్ మెడ తెగి తీవ్ర రక్తస్రావం అయ్యింది. స్థానికులు వెంటనే బతవల్ బర్ధన్‌ను ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పరారీలో ఉన్న బోస్ అలియాస్ భాస్కర్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

కోడి పందెం రాయుళ్ల అరెస్ట్



పోలీసుల అదుపులో కోడి పందెం రాయుళ్లు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): కోడి పందెం ఆడుతున్న నలుగురు వ్యక్తులను కూకట్‌పల్లి పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంషీగూడ గవర్నమెంట్ స్కూల్ సమీపంలో సత్యనారాయణ, రమేశ్, మణికొండ, లక్ష్మణ్ నలుగురు కోడి పందెం ఆడుతున్నారు. పక్కా సమాచారంతో పోలీసులు ఆకస్మిక దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.6200నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, నాలుగు కోళ్లను, ఒక కత్తి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో కేవీ సుబ్బారావు తెలిపారు.

వేధిస్తున్న బస్సుల కొరత

ఇబ్బందులు పడుతున్న అల్లాపూర్ ప్రజలు ● సరిపడా బస్సులు నడపాలని వినతి



బోరబండ ప్రధాన రహదారిలో వెళుతున్న ఆర్టీసీ బస్సు

అల్లాపూర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్, పర్వత్‌నగర్ ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సుల కొరత వేధిస్తోంది. సరిపడా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. మహాలక్ష్మి పథకాన్ని తాము సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి అల్లాపూర్, పర్వత్‌నగర్ నుంచి కూకట్‌పల్లి వైపు బస్సులు నడపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

తప్పని నిరీక్షణ..

అల్లాపూర్ పరిసర కాలనీలైన తులసీనగర్, లక్ష్మీనగర్, గాయత్రినగర్, వివేకానందనగర్‌లకు బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ ప్రాంతాల నుంచి ఎటైనా వెళ్లాలంటే రెండు, మూడు కిలోమీటర్ల వరకు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని ప్రయాణికులు వాపోతున్నారు. కేవలం సికింద్రాబాద్‌కు ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు, మూడు ట్రిప్పులు నడిపిస్తున్నారు. కానీ ఏ సమయానికి వస్తాయో తెలియని పరిస్థితి. ఇదే అదనుగా చేసుకుని ప్రైవేట్ వాహనదారులు కిలోమీటర్‌కు రూ.20 వసూలు చేస్తున్నారు.

బస్సుల సంఖ్య పెరిగేనా..

అల్లాపూర్, పర్వత్‌నగర్ నుంచి అన్ని రూట్లలో బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. అల్లాపూర్ నుంచి లింగంపల్లికి ఉద్యోగులు, బాచుపల్లి, నిజాంపేటకు ఇంజనీరింగ్, కూకట్‌పల్లి, సికింద్రాబాద్‌కు పది, ఇంటర్ విద్యార్థులు, వెళ్తుంటారు. అందుకు అన్ని రూట్లలో ప్రజలకు సరిపడా బస్సులు నడపాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆక్యుపెన్సీ లేని కారణంగానే అధికారులు బస్సులు నడపడం లేదని సమాచారం. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచుతారా లేదా అన్నది ప్రశ్నార్థకమే.

అన్ని వైపులా బస్సులు నడపాలి



పర్వత్‌నగర్ నుంచి కూకట్‌పల్లి, పటాన్‌చెరు, నిజాంపేట వైపు బస్సులు నడపాలి. అల్లాపూర్ అన్ని విధాలుగా కూకట్‌పల్లికి అనుసంధానింపబడి ఉన్నా అక్కడికి వెళ్లాలంటే మూడు రకాల ప్రయాణాలు చేయాల్సి వస్తోంది. జిల్లా హెడ్ క్వార్టరైన మేడ్చల్ వైపుకు కూడా బస్ సర్వీసు ప్రారంభిస్తే బాగుంటుంది. **పండరి, ప్రైవేట్ ఉద్యోగి, తులసీనగర్**

మహాలక్ష్మి పథకానికి దూరంగా మహిళలు



బోరబండ దాకా ఉన్న బసులు అల్లాపూర్ మీదుగా హైటెక్ సిటీ వరకు నడపాలి. అప్పుడే మాకు ప్రయోజనకరంగా ఉంటుంది. బస్సు లేక రెండు కిలోమీటర్లు ఆటోలో వెళ్లాల్సి వస్తోంది. ఉచిత ప్రయాణం కల్పించి లాభమేంటి. వెంటనే ప్రభుత్వం స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలి.

స్వర్ణలక్ష్మి, టీచర్

బస్సుల సంఖ్య పెంచేందుకు కృషి



మహాలక్ష్మి పథకంతో బస్సు ఆక్యుపెన్సీ పెరిగన మాట వాస్తవమే. బోరబండ నుంచి అల్లాపూర్ దారి ఇరుకుగా ఉండటంతో డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారు. గతంలో డ్రైవర్లపై దాడి జరిగిన సంఘటనలున్నాయి. ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తున్నాం. పర్వత్‌నగర్, తులసినగర్ స్టాపుల్లో టైం టేబుల్‌ను కూడా ఏర్పాటు చేస్తాం. **హరి, డిపో మేనేజర్, కూకట్‌పల్లి బస్ డిపో**

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. కార్యాలయానికి వచ్చే వీలు కాని పక్షంలో ఫోన్‌లోనూ అధికారులను సంప్రదించి సమస్యలను చెప్పవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్	గోవర్ధన్‌గౌడ్	9154299633
డీఈఈ	నిఖిల్‌రెడ్డి	9701365524
ఓల్డ్‌బోయిన్‌పల్లి ఏఈ	ఆశా	7331189482
బాలానగర్ ఏఈ	సునీల్‌కుమార్	7331170683
కూకట్‌పల్లి ఏఈ	సాయిప్రసన్న	7995007398
వివేకానందనగర్ ఏఈఈ	నిఖిల్	9948152336
డీఈఈ	రమేశ్	9909732030
హైదర్‌నగర్ ఏఈఈ	సీలం రాజీవ్	7995009083

మూసాపేట్ సర్కిల్..

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్	రమేశ్	9949994029
డీఈఈ	బానోత్ శంకర్	8897507965
కేపీహెచ్‌బీ ఏఈ	రంజిత్	7337367270
బాలాజీనగర్ ఏఈఈ	వర్షిణి	9381121636
అల్లాపూర్ ఏఈ	రంజిత్	7337367270
డీఈఈ	స్రవంతి	9701362691
మూసాపేట్ ఏఈఈ	శైలజ	9347357473
ఫతేనగర్ ఏఈఈ	రాధాకృష్ణ	9703896873



ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం ఇస్తున్న ఉషోదయ ఎన్‌క్లేవ్ కాలనీవాసులు

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా: ఎమ్మెల్యే

మియాపూర్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో ఎలాంటి చిన్న సమస్య తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలని, సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ ఉషోదయ ఎన్‌క్లేవ్ కాలనీ వాసులు తమ సమస్యలను పరిష్కరించాలని ఆదివారం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అసంపూర్తిగా మిగిలిన రోడ్లు, డ్రైనేజీలను పూర్తిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. త్వరలో ఉషోదయ ఎన్‌క్లేవ్ కాలనీలో పర్యటిస్తానని, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ దీపాలు వంటి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. చిన్న సమస్య అయినా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు.



ముంపు సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

త్వరలో వరద నీటి డ్రైన్ల నిర్మాణం

హైదర్‌నగర్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని శిల్పా బృందావనంలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తుందని కాలనీ వాసులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కార్పొరేటర్ జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరద నీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే వరద నీటి డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని, వెంటనే పనులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, నరసింహా రెడ్డి, మోజేష్ తదితరులు పాల్గొన్నారు.



టోర్నమెంట్‌ను ప్రారంభించిన డాక్టర్ ఎన్.వంశీరెడ్డి తదితరులు

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

హైదర్‌నగర్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కూకట్‌పల్లి జయానగర్ ఏఎంవై స్పోర్ట్స్ అరేనాలో ఎన్‌వీఆర్ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫెస్ట్‌ను వివేకానందనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.వంశీరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో స్థానిక యువతతో పాటు పలువురు క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడల ద్వారా స్నేహభావం, ఐక్యత పెంపొందడంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. గెలుపోటములు సహజమని, వాటిని వ్యక్తిగతంగా తీసుకోకుండా గెలిచిన వారిని అభినందించాలని సూచించారు. కార్యక్రమంలో భాస్కర్‌గౌడ్, గోపాలరావు, వేణు, రాజు, కృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.



కొత్తగా నియమితులైన సభ్యులు

మిత్రహిల్స్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు

హైదర్‌నగర్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): మిత్రహిల్స్ కాలనీ హౌస్‌ఓనర్స్ నూతన సొసైటీని ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా దేశాయ్ సుధాకర్‌రావు, అధ్యక్షుడిగా సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్, జనరల్ సెక్రటరీగా కాట్రగడ్డ రమేష్, జాయింట్ సెక్రటరీగా సూర్యనారాయణరాజు, కోశాధికారిగా శ్రీనివాస్, కార్యనిర్వాహక సభ్యులుగా రమేష్, రాంబాబు, నరేంద్ర, కుమార్ నియమితులయ్యారు. ఈ కొత్త సొసైటీలోకి దాదాపు 72 శాతం హౌస్ ఓనర్స్ చేరి శుభాకాంక్షలు తెలిపారు.

పనిచేసిన అపార్టుమెంట్‌లో చోరీ చేసిన వాచ్‌మెన్

అరెస్ట్ చేసిన మియాపూర్ పోలీసులు

మియాపూర్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): పని నుంచి తొలగించారన్న కోపంతో గతంలో పనిచేసిన అపార్ట్‌మెంట్‌లో చోరీ చేసిన వాచ్‌మెన్‌ను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మియాపూర్ మయూరినగర్ కౌస్తుభం రెసిడెన్సీలో ప్రసాద్ అనే వ్యక్తి 6 నెలల పాటు వాచ్‌మెన్‌గా పనిచేశాడు. అతడి ప్రవర్తన నచ్చని అపార్ట్‌మెంట్ సొసైటీ సభ్యులు పనినుంచి తొలగించారు. దీంతో కోపం పెంచుకున్న ప్రసాద్ అపార్ట్‌మెంట్‌లో 101 ఫ్లాట్‌లో నాగేశ్వరరావు కుటుంబం ఊరికి వెళ్లినట్లు గమనించాడు. కిటికీ నుంచి ఇంట్లోకి ప్రవేశించి 10 గ్రాముల నెక్లెస్, చెవి రింగులు, రూ.15 వేలు చోరీ చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు ప్రసాద్ చోరీ చేసినట్లు గుర్తించి అరెస్ట్ చేశారు.

లవర్‌తో మాట్లాడుతున్నాడనే అనుమానంతో వ్యక్తిపై బ్లేడ్‌తో దాడి

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): తన లవర్‌తో మాట్లాడుతున్నాడన్న అనుమానంతో ఓ వ్యక్తి మరో వ్యక్తి మెడపై బ్లేడ్‌తో కోశాడు. ఈ సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని శ్రీకాకుళంకు చెందిన బతవల్ బర్ధన్(33) నాలుగు సంవత్సరాలుగా మూసాపేట్ జనతానగర్‌లో వెల్డింగ్ పనులు చేసుకుంటు నివాసముంటున్నాడు. ఆయన ఆదివారం స్థానికంగా ఉన్న చర్చి వద్ద ఉండగా మూసాపేటకు చెందిన బోస్ అలియాస్ భాస్కర్ అతని వద్దకు వచ్చి తన లవర్‌తో ఎందుకు మాట్లాడుతున్నావంటూ గొడవ పెట్టుకున్నాడు. అనంతరం తన జేబులో ఉన్న బ్లేడ్‌తో బతవల్ బర్ధన్ మెడపై దాడి చేశాడు. దీంతో బతవల్ బర్ధన్‌కు తీవ్ర రక్తస్రావమైంది. అతడిని స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పరారీలో ఉన్న బోస్ అలియాస్ భాస్కర్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

పూడుకుపోయిన నాలాలు..

నీటితో నిండుతున్న రహదారులు



నిర్మాణ వ్యర్థాలతో పూడుకుపోయిన లింగంపల్లి ప్రధాన నాలా

- శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో అస్తవ్యస్తంగా నాలాల నిర్వహణ
- పూడికతీత పనుల్లో అలసత్వం.. విస్తరించడంలో నిర్లక్ష్యం
- వర్షం పడినప్పుడు భారీ స్థాయిలో పొంగుతున్న డ్రేనేజీలు
- రోజుల తరబడి రోడ్లపైనే ఉంటున్న వరద నీరు

శేరిలింగంపల్లి జోన్‌బృందం, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలతో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ప్రధాన, అంతర్గత రహదారులు ధ్వంసం కాగా పలు చెరువులు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లపై బురద పేరుకుపోయింది. మ్యాన్‌హోళ్లు పూడుకుపోవడంతో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. నాలాల నిర్మాణాలు, పూడికతీత, విస్తరణలపై అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుండడంతో వర్షం పడిందంటే రహదారులన్నీ జలమయమవుతున్నాయి.



చందానగర్‌లో పొంగుతున్న డ్రైనేజీ

- మియాపూర్ డివిజన్ పరిధిలోని రామచెరువు, కాయదమ్మకుంట, గురునాధం చెరువు నుంచి గంగారం పెద్ద చెరువు వరకు గల నాలాను విస్తరించినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై కల్వర్టులను చిన్నగా నిర్మించడంతో వరదనీటి ప్రవాహానికి అడ్డంకిగా మారింది. దీంతో రోడ్లపైకి వరదనీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి.



బురద, గుంతలతో ప్రమాదకరంగా మారిన దీప్తిశ్రీనగర్ ప్రధాన రహదారి

- గంగారం పెద్ద చెరువు నుంచి గౌతమీనగర్, జవహర్‌కాలనీ నుంచి కైలాష్‌నగర్ వరకు గల నాలాను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో చిన్నపాటి వర్షానికే ఇళ్లలోకి వరదనీరు చేరి ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. .
- పాపిరెడ్డికాలనీ చెరువు, చాకలి చెరువు నుంచి వచ్చే వరదకు లింగంపల్లి అండర్ బ్రిడ్జి వద్ద ఔట్‌లెట్ సక్రమంగా లేకపోవడంతో వర్షం పడిందంటే బ్రిడ్జి ప్రాంగణం ముంపునకు గురవుతోంది. దీంతో వాహనాల దారి మళ్లింపు వల్ల పది నిమిషాల ప్రయాణానికి అరగంట పడుతోంది.
- గోపీచెరువు నుంచి రైల్‌విహార్ కాలనీ, లింగంపల్లి తారానగర్ మీదుగా బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు వచ్చే నాలాపై పలుచోట్ల ఆక్రమణలు ఉన్నాయి. నాలాకి ఇరువైపులా బాక్స్‌డ్రైన్‌లు నిర్మించినప్పటికీ వరదపోటుతో నాలా పరిసర ప్రాంతాల్లోని ఇళ్లు, అపార్టుమెంట్స్ సెల్లార్‌లలోకి నీరు చేరుతోంది.
- గోపన్‌పల్లి పెద్ద చెరువు వరకు గల నాలాల విస్తరణ సరిగా లేకపోవడంతో చిన్నపాటి వర్షానికే ఇళ్లలోకి వరద నీరు చేరుతోంది. రోడామేస్త్రీ పరిసర ప్రాంతాల నుంచి వచ్చే వరద నీటితో కాలనీలన్నీ జలమయమవుతున్నాయి.



చందానగర్‌లో రోడ్డుపై నిలిచిపోయిన వరద నీరు

- లింగంపల్లి చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ నిర్మాణం సమయంలో నాలాలు ధ్వంసమవ్వడంతో వర్షం పడినప్పుడు బ్రిడ్జి ప్రాంగణం చెరువును తలపిస్తుంది. నాలాల్లో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో తూములు పూర్తిగా మూసుకుపోయి, వరద నీరు రోడ్లపై ప్రవహిస్తూ ఇళ్లలోకి చేరుతోంది.
- గోపన్‌పల్లి ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న చెరువు ఆక్రమణకు గురవ్వడం, వర్షపు నీరు చెరువులోకి ప్రవహించే నాలాలు పూర్తిగా పూడుకుపోవడంతో వరద నీరు రోడ్లపైనే నిలిచిపోతోంది.

ముగిసిన శ్రీవారి ఆలయ పవిత్రోత్సవాలు

భెల్‌కాలనీ, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): భెల్ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో నాలుగు రోజుల పాటు కొనసాగిన పవిత్రోత్సవాలు ఆదివారం నిర్వహించిన శాంతి కల్యాణం, పవిత్ర విసర్జనతో ముగిశాయి. వేడుకల్లో భాగంగా పుణ్యావహచనం, వేంకటేశ్వరస్వామికి విశేష పుష్పార్చన, అభిషేకాలు జరిగాయి. స్వామివారి మూల విగ్రహానికి పవిత్రాల అవరోహణ నిర్వహించి సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. యాగశాలలో నిత్య హోమాలతో పాటు ప్రత్యేక హోమాలు చేశారు. స్వామి దశావతార మండపంలో ఏర్పాటు చేసిన పీఠంపై స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి శాంతి కల్యాణం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్నసమారాధనతో ఉత్సవాలు ముగిశాయి. టీపీసీసీ కార్యదర్శి వి.జగదీశ్వర్‌గౌడ్, సునీల్, గిరి తదితరులు పూజల్లో పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న జగదీశ్వర్‌గౌడ్



పవిత్రాల అలంకరణలో దర్శనమిచ్చిన వేంకటేశ్వరస్వామి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సెంట్రింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు అండగా ఉంటా

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): జంటనగరాల సెంట్రింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు అండగా ఉంటానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి డివిజన్ ఏవీబీపురంలోని అసోసియేషన్ కార్యాలయంలో జంట నగరాల సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ కూకట్‌పల్లి శాఖ నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. కూకట్‌పల్లి శాఖ నూతన అధ్యక్షుడిగా సత్యనారాయణ, ప్రధానకార్యదర్శిగా తేజారావులతో పాటు కమిటీ సభ్యులంతా ప్రమాణాస్వీకారం చేశారు. ఈ సందర్భంగా సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను వారు ఘనంగా సన్మానించారు.

బాలాజీనగర్ అధ్యక్షుడిగా ప్రతాప్‌రెడ్డి విజయం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): బాలజీనగర్ హౌసింగ్‌బోర్డు కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో సాధు ప్రతాప్‌రెడ్డి విజయం సాధించారు. కాలనీ ఆవిర్భావం తర్వాత ప్రత్యక్ష ఎన్నికలు జరగడం ఇదే తొలిసారి. మొత్తం 530 ఓట్లకు గాను ఎన్.వెంకటరాంరెడ్డికి 226 రాగా.. సాధు ప్రతాప్‌రెడ్డికి 304 ఓట్లు వచ్చాయి. సాధుప్రతాప్‌రెడ్డి విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అలాగే, ప్రధాన కార్యదర్శిగా దాట్ల రామరాజు, ఉపాధ్యక్షులుగా చంద్రారెడ్డి, బానోత్ కాంచన, కోశాధికారిగా ఐఎస్ ఉదయ్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా సిద్ధారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా కేవీవీ సత్యనారాయణ మూర్తి ఎన్నికయ్యారు. వారు సోమవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు.

మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేయాలి



ఆల్విన్‌కాలనీ డివిజన్ తులసీనగర్‌లో మ్యాన్‌హోల్ నుంచి పొంగుతున్న మురుగు నీరు



హైదర్‌నగర్ డివిజన్ హైటెన్షన్ లైన్ రోడ్డులో మ్యాన్‌హోల్ మూత తొలగించి కర్ర ఏర్పాటు చేసిన దృశ్యం

హైదర్‌నగర్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ తులసీనగర్‌లో ధ్వంసమైన మ్యాన్‌హోల్స్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజుల నుంచి మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైదర్‌నగర్ డివిజన్ హైటెన్షన్ లైన్‌రోడ్‌లో వర్టెక్స్ ప్రేమియా అపార్ట్‌మెంట్ ముందు మ్యాన్‌హోల్ మూత తొలగించి కర్ర ఏర్పాటు చేసి వదిలేశారు. దీంతో రాత్రిళ్లు ద్విచక్రవాహనాలు మ్యాన్‌హోల్ కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): డా.బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 విద్యాసంవత్సరంలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైందని కూకట్‌పల్లి స్టడీ సర్కిల్ కోఆర్డినేటర్ సాయి ఏడుకొండలు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, డిగ్రీలో ప్రవేశాలకు రెగ్యులర్, ఓపెన్ ఇంటర్, ఐటీఐ, ఇతరత్రా ప్లస్ 2 చదివిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 13లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. మరిన్ని వివరాలకు 7382929748లో సంప్రదించవచ్చని సాయి ఏడుకొండలు తెలిపారు.

ఆటోలో మర్చిపోయిన బ్యాగు తిరిగి అప్పగింత

హైదర్‌నగర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికురాలు తన బ్యాగులను ఆటోలోనే మరిచిపోగా.. ఆ బ్యాగులను పోలీసుల సమక్షంలో సదరు ప్రయాణికురాలికి ఆటోడ్రైవర్ అందజేశారు. వివరాల్లోకి వెళితే.. జగద్గిరిగుట్ట లెనిన్‌నగర్‌కి చెందిన లావణ్య, రామకృష్ణ ప్రియ అక్కాచెల్లెళ్లు. షాపింగ్ కోసం లెనిన్‌నగర్‌లో ఆటో బుక్ చేసుకుని కేపీహెచ్‌బీ రోడ్ నంబర్ 1కు వచ్చారు. ఆటోలోనే బ్యాగును మరిచిపోయారు. వెంటనే వారు కేపీహెచ్‌బీ పోలీసులకు సమాచారం అందించగా.. స్పందించిన పోలీసులు ఆటో డ్రైవర్‌తో మాట్లాడి స్టేషన్‌కు పిలిపించారు. స్టేషన్‌కు వచ్చిన ఆటో డ్రైవర్ శ్రీను బాధిత మహిళలకు పోలీసుల సమక్షంలో వారి బ్యాగు అందజేశారు. బ్యాగులో రూ.1.20లక్షలు ఉన్నాయని, స్పందించిన పోలీసులకు, బ్యాగు అప్పగించిన డ్రైవర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.



పోలీసుల సమక్షంలో బాధితులకు బ్యాగు అందజేస్తున్న ఆటో డ్రైవర్ శ్రీను

కాంగ్రెస్‌తోనే కుత్బుల్లాపూర్ అభివృద్ధి: కూన

గాజులరామారం, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు బస్తీలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని కృష్ణ మహాలక్ష్మీనగర్, షిరిడీ హిల్స్, పీపీ నగర్, జగద్గిరిగుట్ట రాజీవ్‌గృహకల్ప, బాలాజీ లే-అవుట్ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులతో పాటు భీమేశ్వర స్వామి దేవస్థానం సభ్యులు శ్రీశైలంగౌడ్‌ను ఆదివారం గాజుల రామారంలో ఆయన కార్యాలయంలో కలిసి తమ కాలనీల్లోని డ్రైనేజీ, వీధి దీపాలు, సీసీ రోడ్ల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు. వెంటనే ఆయన ఆయా శాఖల అధికారులకు ఫోన్ చేసి అభివృద్ధి పనులను చేపట్టాలని కోరారు. అలాగే రాజీవ్‌గృహకల్పలో పార్కు, ఫంక్షన్‌హాల్, బస్తీ దవాఖానాలు లేక అక్కడి ప్రజలు వేరే ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, త్వరలోనే వాటిని సమకూర్చాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీతోనే కుత్బుల్లాపూర్ అభివృద్ధి సాధ్యమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఈ నియోజవకర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని కూన శ్రీశైలంగౌడ్ వెల్లడించారు.

వేధిస్తున్న బస్సుల కొరత

ఇబ్బందులు పడుతున్న అల్లాపూర్ ప్రజలు ● సరిపడా బస్సులు నడపాలని వినతి



బోరబండ ప్రధాన రహదారిలో వెళ్తున్న ఆర్టీసీ బస్సు

అల్లాపూర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్, పర్వత్‌నగర్ ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సుల కొరత వేధిస్తోంది. సరిపడా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. మహాలక్ష్మి పథకాన్ని తాము సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి అల్లాపూర్, పర్వత్‌నగర్ నుంచి కూకట్‌పల్లి వైపు బస్సులు నడపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

తప్పని నిరీక్షణ..

అల్లాపూర్ పరిసర కాలనీలైన తులసీనగర్, లక్ష్మీనగర్, గాయత్రీనగర్, వివేకానందనగర్‌లకు బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ ప్రాంతాల నుంచి ఎటైనా వెళ్లాలంటే రెండు, మూడు కిలోమీటర్ల వరకు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని ప్రయాణికులు వాపోతున్నారు. అలాగే, సికింద్రాబాద్‌కు ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు, మూడు ట్రిప్పులు నడిపిస్తున్నారు. కానీ ఏ సమయానికి వస్తాయో తెలియని పరిస్థితి. ఇదే అదనుగా చేసుకుని ప్రైవేట్ వాహనదారులు కిలోమీటర్‌కే రూ.20 వసూలు చేస్తున్నారు.

బస్సుల సంఖ్య పెరిగేనా..

అల్లాపూర్, పర్వత్‌నగర్ నుంచి అన్ని రూట్లలో బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. అల్లాపూర్ నుంచి లింగంపల్లికి ఉద్యోగులు, బాచుపల్లి, నిజాంపేటకు ఇంజనీరింగ్, కూకట్‌పల్లి, సికింద్రాబాద్‌కు పది, ఇంటర్ విద్యార్థులు, అలాగే, నాంపల్లి.. ఇలా అన్ని రూట్లలో ప్రజలకు సరిపడా బస్సులు నడపాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆక్యుపెన్సీ లేని కారణంగా బస్సులు నడపం లేదని సమాచారం. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా బస్సులు నడుపుతారా.. బస్సుల సంఖ్యను పెంచుతారా లేదా అన్నది ప్రశ్నార్థకమే.

అన్ని వైపులా బస్సులు నడపాలి



పర్వత్‌నగర్ నుంచి కూకట్‌పల్లి, పటాన్‌చెరు, నిజాంపేట వైపు బస్సులు నడపాలి. అల్లాపూర్ అన్ని విధాలుగా కూకట్‌పల్లికి అనుసంధానింపబడి ఉన్నా అక్కడికి వెళ్లాలంటే మూడు రకాల ప్రయాణాలు చేయాల్సి వస్తోంది. జిల్లా హెడ్ క్వార్టరైన మేడ్చల్ వైపుకు కూడా బస్ సర్వీసు ప్రారంభిస్తే బాగుంటుంది.

పండరి, ప్రైవేట్ ఉద్యోగి, తులసీనగర్

మహాలక్ష్మి పథకానికి దూరంగా మహిళలు



బోరబండ దాకా ఉన్న బసులు అల్లాపూర్ మీదుగా హైటెక్ సిటీ వరకు నడపాలి. అప్పుడే మాకు ప్రయోజనకరంగా ఉంటుంది. బస్సు లేక రెండు కిలోమీటర్లు ఆటోలో వెళ్లాల్సి వస్తోంది. ఉచిత ప్రయాణం కల్పించి లాభమేంటి. వెంటనే ప్రభుత్వం స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలి.

స్వర్ణలక్ష్మి, ఉపాధ్యాయురాలు

బస్సుల సంఖ్య పెంచేందుకు కృషి



మహాలక్ష్మి పథకంతో బస్సు ఆక్యుపెన్సీ పెరిగన మాట వాస్తవమే. బోరబండ నుంచి అల్లాపూర్ దారి ఇరుకుగా ఉండటంతో డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారు. గతంలో డ్రైవర్లపై దాడి జరిగిన సంఘటనలున్నాయి. ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తున్నాం. పర్వత్‌నగర్, తులసినగర్ స్టాపుల్లో టైం టేబుల్‌ను కూడా ఏర్పాటు చేస్తాం.

హరి, డిపో మేనేజర్, కూకట్‌పల్లి బస్ డిపో


అధికారులకు ఫోన్ చేసి కాలనీల్లోని సమస్యలను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

కాంగ్రెస్ పార్టీతోనే కుత్బుల్లాపూర్ అభివృద్ధి: కూన

గాజులరామారం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు బస్తీలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని కృష్ణ మహాలక్ష్మీనగర్, షిరిడీ హిల్స్, వీపీ నగర్, జగద్గిరిగుట్ట రాజీవ్‌గృహకల్ప, బాలాజీ లే-అవుట్ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులతో పాటు భీమేశ్వర స్వామి దేవస్థానం సభ్యులు శ్రీశైలంగౌడ్‌ను ఆదివారం గాజుల రామారంలో ఆయన కార్యాలయంలో కలిసి తమ కాలనీల్లోని డ్రైనేజీ, వీధి దీపాలు, సీసీ రోడ్ల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు. వెంటనే ఆయన ఆయా శాఖల అధికారులకు ఫోన్ చేసి అభివృద్ధి పనులను చేపట్టాలని కోరారు. అలాగే రాజీవ్‌గృహకల్పలో పార్కు, ఫంక్షన్‌హాల్, బస్తీ దవాఖానాలు లేక అక్కడి ప్రజలు వేరే ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, త్వరలోనే వాటిని సమకూర్చాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీతోనే కుత్బుల్లాపూర్ అభివృద్ధి సాధ్యమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఈ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని కూన తెలిపారు.

ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): డా.బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 విద్యాసంవత్సరంలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైందని కూకట్‌పల్లి స్టడీ సర్కిల్ కోఆర్డినేటర్ సాయి ఏడుకొండలు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, డిగ్రీలో ప్రవేశాలకు రెగ్యులర్, ఓపెన్ ఇంటర్, ఐటీఐ, ఇతరత్రా ప్లస్ 2 చదివిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 13లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. మరిన్ని వివరాలకు 7382929748లో సంప్రదించవచ్చని సాయి ఏడుకొండలు తెలిపారు.


ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేస్తున్న ఉషోదయ ఎన్‌క్లేవ్ కాలనీవాసులు

ఎలాంటి సమస్య ఉన్నా పరిష్కరిస్తా: ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో ఎలాంటి చిన్న సమస్య తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలని, సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హామీనిచ్చారు. హఫీజ్‌పేట్ ఉషోదయ ఎన్‌క్లేవ్ కాలనీ వాసులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అసంపూర్తిగా మిగిలిన రోడ్లు, డ్రైనేజీలను పూర్తిచేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. త్వరలో ఉషోదయ ఎన్‌క్లేవ్ కాలనీలో పర్యటిస్తానని, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ దీపాలు వంటి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.


పోలీసుల సమక్షంలో బాధితులకు బ్యాగు అందజేస్తున్న ఆటో డ్రైవర్ శ్రీను

ఆటోలో మరిచిపోయిన బ్యాగు అప్పగింత

హైదర్‌నగర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికురాలు తన బ్యాగులను ఆటోలోనే మరిచిపోగా.. ఆ బ్యాగులను పోలీసుల సమక్షంలో సదరు ప్రయాణికురాలికి ఆటోడ్రైవర్ అందజేశారు. వివరాల్లోకి వెళితే.. జగద్గిరిగుట్ట లెనిన్‌నగర్‌కు చెందిన లావణ్య, రామకృష్ణ ప్రియ అక్కాచెల్లెళ్లు. షాపింగ్ కోసం లెనిన్‌నగర్‌లో ఆటో బుక్ చేసుకుని కేపీహెచ్‌బీ రోడ్ నంబర్ 1కు వచ్చారు. ఆటోలోనే బ్యాగును మరిచిపోయారు. వెంటనే వారు కేపీహెచ్‌బీ పోలీసులకు సమాచారం అందించగా.. పోలీసులు ఆటో డ్రైవర్‌తో మాట్లాడి స్టేషన్‌కు పిలిపించారు. స్టేషన్‌కు వచ్చిన ఆటో డ్రైవర్ శ్రీను బాధిత మహిళలకు పోలీసుల సమక్షంలో వారి బ్యాగు అందజేశారు. బ్యాగులో రూ.1.20లక్షలు ఉన్నాయని, స్పందించిన పోలీసులకు, బ్యాగు అప్పగించిన డ్రైవర్ శ్రీనుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి


సునీల్ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బీహార్‌కు చెందిన పహారిరాయ్ కుమారుడు సునీల్(28) ఉపాధి కోసం వలస వచ్చి దేవరయాంజాల్ గ్రామంలో ఉంటూ కూలీగా పని చేస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన విజయచౌదరి కుమారుడు రంజన్‌కుమార్ తో పాటు మరో ఇద్దరు యువకులతో కలిసి గదిని అద్దెకు తీసుకుని ఉంటున్నారు. ఈనెల 3వ తేదీన గ్యాస్ విషయంలో రంజన్‌కుమార్, సునీల్ మధ్య గొడవ జరిగింది. ఇద్దరు కొట్టుకోవడంతో చిన్న గాయాలయ్యాయి. తర్వాత ఎవరికి వారు తమ పనికి వెళ్లిపోయారు. ఈనెల 7న సునీల్ ఆరోగ్యం సరిగా లేదని, తీవ్ర తల నొప్పి వస్తోందని చెప్పడంతో స్నేహితులు అతడిని గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న సునీల్ శనివారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లవర్‌తో మాట్లాడుతున్నాడని.. ఓ వ్యక్తి మెడపై బ్లేడ్‌తో దాడి

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): తన లవర్‌తో మాట్లాడుతున్నాడన్న అనుమానంతో ఓ ప్రేమికుడు ఓ యువకుడి మెడను బ్లేడ్‌తో కోశాడు. ఈ సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏపీ శ్రీకాకుళంకు చెందిన బతవల్ బర్ధన్(33) నాలుగు సంవత్సరాలుగా మూసాపేట్ జనతానగర్‌లో వెల్డింగ్ పనులు చేసుకుంటు నివాసముంటున్నాడు. ఆయన ఆదివారం స్థానికంగా ఉన్న చర్చి వద్ద ఉండగా మూసాపేటకు చెందిన బోస్ అలియాస్ భాస్కర్ అతని వద్దకు వచ్చి తన లవర్‌తో ఎందుకు మాట్లాడుతున్నావంటూ గొడవ పెట్టుకున్నాడు. అనంతరం తన జేబులో ఉన్న బ్లేడ్‌తో బతవల్ బర్ధన్ మెడపై దాడి చేశాడు. దీంతో బతవల్ బర్ధన్ మెడ తెగి తీవ్ర రక్తస్రావం అయ్యింది. స్థానికులు వెంటనే బతవల్ బర్ధన్‌ను ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పరారీలో ఉన్న బోస్ అలియాస్ భాస్కర్ కోసం గాలిస్తున్నారు.

నలుగురు పందెం రాయుళ్ల అరెస్ట్

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): కోడి పందెం ఆడుతున్న నలుగురు వ్యక్తులను కూకట్‌పల్లి పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంషీగూడ గవర్నమెంట్ స్కూల్ సమీపంలో సత్యనారాయణ, రమేశ్, మణికొండ, లక్ష్మణ్ నలుగురు కోడి పందెం ఆడుతున్నారు. పక్కా సమాచారంతో పోలీసులు ఆకస్మిక దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.6200నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, నాలుగు కోళ్లను, ఒక కత్తి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో కేపీ సుబ్బారావు తెలిపారు.

గుంతలు పూడ్చడం కాదు..రోడ్డేయండి!

- అధ్వానంగా బాచుపల్లి చౌరస్తా
- ఫ్లైఓవర్ పనులతో కుంచించుకుపోయిన రహదారులు
- గతుకులతో ప్రమాదకరంగా మారిన రోడ్లు
- వర్షాలకు కొట్టుకుపోతున్న కాంక్రీట్

హైదరాబాద్ సిటీ/నిజాంపేట, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి జంక్షన్‌లో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు స్థానికులకు, వాహనదారులకు ప్రాణసంకటంగా మారాయి. ఇప్పటికే ఈ పనుల వల్ల రోడ్డు కుంచించుకుపోగా, బ్రిడ్జికి రెండు వైపులా దాదాపు రెండు కిలో మీటర్ల మేర గోతులు ఏర్పడ్డాయి. దాంతో నిత్యం ఈ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్‌లు, రోడ్డు ప్రమాదాలు నిత్యాకృత్యమయ్యాయి. ఇక ఇటీవల కురుస్తున్న వర్షాలతో బాచుపల్లి జంక్షన్ మరింత అధ్వానంగా తయారైంది. ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోవడంతో గమ్య స్థానాలకు చేరుకునేందుకు వాహనదారులు గంటల తరబడి ట్రాఫిక్‌లో నిరీక్షించాల్సి వస్తోంది. బాచుపల్లి ఫ్లైఓవర్ ఇరువైపులా ఉన్న గుంతలను తాత్కాలికంగా పూడ్చినా ఎలాంటి ప్రయోజనం ఉండటం లేదు. శాశ్వత పరిష్కారం కోసం రోడ్డును పునర్నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

రూ.100 కోట్లకు పైగా వ్యయం..

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో బాచుపల్లి జంక్షన్‌లో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేపట్టారు. మియాపూర్ నుంచి గండిమైసమ్మ మార్గంలో ప్రధానమైన జంక్షన్ బాచుపల్లి. ఈ మార్గంలో వాహనాల రద్దీ అధికంగా ఉండటంతో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తున్నాయి. ఈ నేపథ్యంలో రూ.100 కోట్లకుపైగా వ్యయం చేస్తూ ప్రస్తుతం మియాపూర్ నుంచి గండిమైసమ్మ వరకు ఉన్న రెండు లేన్ల రహదారిని ఆరు లేన్లుగా విస్తరిస్తున్నారు.

- రెండేళ్లకు పైగా సాగుతున్నాయి. 1.5కిలో మీటర్ల మేర నిర్మిస్తున్న ఈ ఫ్లైఓవర్‌కు రూ.70కోట్ల మేర వ్యయం చేస్తున్నారు. ఈ ఫ్లైవర్ పనులతో బాచుపల్లి జంక్షన్‌లో ఇరువైపులా రహదారి కుంచించుకుపోవడంతో ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తుతున్నాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
- ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల బాచుపల్లి జంక్షన్‌లో ఇరుకుగా మారింది. ఈ రహదారిలో ప్రతి రోజూ వేలాది వాహనాలు తిరుగుతున్నాయి. భారీ వాహనాలు కూడా ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుండటంతో ఈ మార్గంలో పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడుతున్నాయి. గుంతలను పూడ్చినా కానీ వర్షం వస్తే చాలు.. భారీ వాహనాల తిరగడం వల్ల కాంక్రీట్ పూర్తిగా కొట్టుకుపోతోంది. మరిన్ని గుంతలు ఏర్పడుతున్నాయి. దీంతో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు బాచుపల్లి జంక్షన్‌లో విపరీతమైన ట్రాఫిక్ ఉంటోంది.
- గండిమైసమ్మ నుంచి మియాపూర్‌కు బాచుపల్లి జంక్షన్ నుంచి రాకపోకలు సాగించాలంటే వాహనదారులు బెంబేలెత్తి పోతున్నారు.


గుంతలమయంగా మారిన మియాపూర్ వైపు వెళ్లే రోడ్డు


బాచుపల్లి సిగ్నల్ వద్ద ట్రాఫిక్ రద్దీ


కంకర తేలిన రోడ్డు


మియాపూర్ వైపు నత్తనడకన సాగుతున్న ఫ్లైఓవర్ పనులు

పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి ఫ్లైఓవర్ చివర మియాపూర్ రోడ్డులో ఓ కారు నీటి గుంతలో దిగబడిపోయింది. దీంతో మిగతా వాహనాలు ముందుకు కదలకపోవడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు రాత్రి 10 గంటలకు కారును క్రేన్ సహాయంతో పక్కకు తీయించారు. వర్షాల నేపథ్యంలో గుంతలను పూడ్చడం కంటే రోడ్డు నిర్మాణం చేస్తే వాహనదారులకు కొంత వరకు ఉపశమనం కలుగుతుంది.

డిసెంబర్ నాటికి పనులు పూర్తి: హెచ్‌ఎండీఏ

రోడ్డు వెడల్పు కోసం భూమిని సేకరించే విషయంలో కొంత ఆలస్యం జరిగిందని హెచ్ఎండీఏ ఇంజనీరింగ్ అధికారులు అంటున్నారు. బాచుపల్లి జంక్షన్‌లో ఫ్లైఓవర్ నిర్మాణానికి ఇరువైపులా భూసేకరణకు ఇటీవల యజమానుల నుంచి అనుమతులు వచ్చాయని, పనుల్లో వేగాన్ని పెంచామని, డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామంటున్నారు.

ఫ్లైఓవర్ పూర్తయితేనే ట్రాఫిక్‌కు చెక్..

బాచుపల్లి జంక్షన్‌లో ఫ్లైఓవర్ పనులు పూర్తయితే వాహనదారుల ఇక్కట్లు తీరనున్నాయి. బాచుపల్లి ఫ్లైఓవర్ పనులు రెండేళ్ల క్రితం చేపట్టిన కానీ ఇప్పటి వరకు 70శాతం పనులు పూర్తయ్యాయి. మరో 30శాతం మేర పనులు మిగిలి ఉన్నాయి. నిర్మాణ సంస్థ ఈ పనులను నిర్లక్ష్యం చేస్తుండటంతో ఈ పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయో చెప్పలేకపోతున్నాం. ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు భూసేకరణ కీలకంగా మారగా, నిజాంపేట కార్పొరేషన్, హెచ్ఎండీఏ అధికారుల చొరవతో ఇటీవల ఓ కొలిక్కి వచ్చినట్లు తెలిసింది.


భారీ ట్రాఫిక్ జామ్ కావడంతో అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనదారులు


బతుకమ్మ బండలో ఎర్ర పోచమ్మకు బోనాలు సమర్పిస్తున్న భక్తులు


బౌరంపేటలో బంగారు మైసమ్మ బోనాల వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులు

నైవేద్యం సమర్పించి.. మొక్కులు తీర్చుకొని..

- ఘనంగా శ్రావణ బోనాలు

దుండిగల్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఆదివారం శ్రావణ మాస బోనాలను ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారికి భక్తులు నైవేద్యాలు పెట్టి, బోనాలు సమర్పించారు. దుండిగల్‌లోని పోచమ్మ ఆలయం, బంగారు మైసమ్మ ఆలయం వద్ద జరిగిన బోనాల వేడుకలకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. గాజులరామారం డివిజన్ బతుకమ్మ బండలోని ఎర్ర పోచమ్మ ఆలయంలోనూ శ్రావణ బోనాలను జరుపుకున్నారు. స్థానికులు అమ్మవారిని దర్శించుకొని బోనాలు, నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.


దుండిగల్‌లో పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న కొలన్ హన్మంత్‌రెడ్డి తదితరులు


దుండిగల్‌లో పోచమ్మను దర్శించుకుంటున్న నర్సారెడ్డి భూపతిరెడ్డి తదితరులు


బోనాల వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌తో కమిటీ సభ్యులు

పనిచేసిన అపార్ట్‌మెంట్‌లో చోరీ చేసిన వాచ్‌మెన్

- అరెస్ట్ చేసిన మియాపూర్ పోలీసులు

మియాపూర్, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): పని నుంచి తొలగించారన్న కోపంతో గతంలో పనిచేసిన అపార్ట్‌మెంట్‌లో చోరీ చేసిన వాచ్‌మెన్‌ను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మియాపూర్ మయూరినగర్ కౌస్తుభం రెసిడెన్సీలో ప్రసాద్ అనే వ్యక్తి 6 నెలల పాటు వాచ్‌మెన్‌గా పనిచేశాడు. అతడి ప్రవర్తన నచ్చని అపార్ట్‌మెంట్ సొసైటీ సభ్యులు పనినుంచి తొలగించారు. దీంతో కోపం పెంచుకున్న ప్రసాద్ అపార్ట్‌మెంట్‌లో 101 ఫ్లాట్‌లో నాగేశ్వరరావు కుటుంబం ఊరికి వెళ్లినట్లు గమనించాడు. కిటికీ నుంచి ఇంట్లోకి ప్రవేశించి 10 గ్రాముల నెక్లెస్, చెవి రింగులు, రూ.15 వేలు చోరీ చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు ప్రసాద్ చోరీ చేసినట్లు గుర్తించి అరెస్ట్ చేశారు.


బాల్‌రెడ్డినగర్ కమాన్ వద్ద వరద తాకిడికి ధ్వంసమైన రోడ్డు

నాణ్యత లేని మరమ్మతులు.. వరద తాకిడికి మళ్లీ ధ్వంసమైన రోడ్లు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కురుస్తున్న వర్షాలతో వరదలు వచ్చి కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. గతంలో గుంతలు పడ్డ ప్రాంతంలో నాణ్యత లేకుండా మరమ్మతులు చేపట్టడంతో ప్రస్తుతం వరద నీటి తాకిడికి కొట్టుకుపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గుంతలు పడ్డ రోడ్లపై ప్రయాణిస్తుండటంతో నడుము నొప్పి వస్తోందని, వాహనాలు కూడా మరమ్మతులకు వస్తున్నాయని ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు. డివిజన్ పరిధిలోని బాల్‌రెడ్డినగర్ కమాన్, సంజీవయ్యనగర్, వాజ్‌పాయినగర్ చౌరస్తా, రామకృష్ణానగర్‌లోని గాంధీ విగ్రహం, పద్మా నగర్ ఫేజ్-1 రోడ్డులో ఈ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, అధికారులు స్పందించి నాణ్యతతో మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.


సంజీవయ్యనగర్‌లో కొట్టుకుపోయిన బీటీ

ఇటు చెత్తకుప్పలు..అటు వర్షం నీటి నిల్వలు

- భరింపలేని దుర్వాసన
- దోమల విజృంభణ
- అనారోగ్యం బారిన జనం
- పట్టించుకోని అధికారులు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ పరిధిలో పారిశుధ్య వ్యవస్థ అధ్వానంగా మారింది. ఇంత కాలం చెత్త నిల్వల సమస్యే ఉండేదని, దానికి ఇప్పుడు నీటి నిల్వలు తోడయ్యాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్, విజయనగర్ కాలనీలు హెచ్ఎంటీ అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉంటాయి. ఈ బస్తీల నుంచి షాపూర్‌నగర్ వెళ్లేందుకు హెచ్ఎంటీ కాలనీ మీదుగా ఒక మట్టిబాట ఉంది. ఈ బాట సమీపంలో నిత్యం చెత్తను డంపింగ్ చేయడం పరిపాటిగా మారింది. ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను కొందరు పారిశుధ్యం సిబ్బంది ఇక్కడ పడేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు చెత్త నిల్వలున్న ప్రాంతంలో వరద నీరు నిలిచిపోయి చెరువును తలపిస్తోంది. ఈ నీటిలో చెత్త కుళ్లిపోవడం, పచ్చిగడ్డి మొలవడంతో భరింపరాని దుర్వాసన వస్తోందని స్థానికులు తెలుపుతున్నారు.

- చెత్త వల్ల దోమలు వృద్ధి చెంది సాయంత్రం అయిందంటే చాలు ఇళ్లపై దండయాత్ర చేస్తూ తమకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయని ఆయా కాలనీల ప్రజలు వాపోతున్నారు. జీడిమెట్ల, బాలానగర్, గాంధీనగర్ పారిశ్రామికవాడల్లో పని చేసే కార్మికులు, సామాన్యులు
- ఈ బస్తీల్లో ఎక్కువగా నివసిస్తుంటారు. రెక్కాడితే కాని డొక్కాని జీవితాలు తమవని, దోమకాటు వల్ల అనారోగ్యానికి గురైతే వచ్చే అరకొర జీతాలను ఆస్పత్రులకే వెచ్చించాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద నీరు నిల్వకుండా చేయడంతో పాటు ఎప్పటికప్పుడు చెత్తను తరలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను వారు కోరుతున్నారు.


పేరుకుపోయిన చెత్త కుప్పలు


హెచ్ఎంటీ అటవీ ప్రాంతం వైపు ఇళ్ల సమీపంలో ఆకుపచ్చగా మారిన వరద నీరు

సమస్యను పరిష్కరిస్తాం...

ఇటీవల కురుస్తున్న వర్షాలతో హెచ్ఎంటీ అటవీ ప్రాంతం వైపు ఇళ్ల సమీపంలో వరద నీరు నిలించినట్లు మాదృష్టికి వచ్చింది. వరద నీరు నిలువకుండా చేయడంతో పాటు చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకుంటాం.

మల్లారెడ్డి, గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్